ముప్పన్నెల రెపరెపలు


జెండా వందనం చేస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

• ఘనంగా గణతంత్ర దినోత్సవం

నెల్లూరు(క్రైమ్): గణతంత్ర దినోత్సవాన్ని నగరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

• ఎస్పీ క్యాంప్, పోలీస్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎస్పీ విజయారావు ఎగురవేశారు. ఏఎస్పీలు హిమవతి, ప్రసాద్, శ్రీనివాసరావు, ఏఆర్, హోంగార్డ్స్ డీఎస్పీలు గాంధీ, చంద్రమోహన్, ఎస్బీ, నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు మధుబాబు, నాగేశ్వరమ్మ, ఆర్‌ఐలు అంకమరావు, శ్రీనివాసులురెడ్డి, పాల్‌రాజు, లక్ష్మీనారాయణ, మౌలుద్దీన్ పాల్గొన్నారు.

• కేంద్ర కారాగారంలో జాతీయ పతాకాన్ని కారాగార సూపరింటెండెంట్ రాజేశ్వరరావు ఆవిష్కరించారు. అదనపు సూపరింటెండెంట్ మహేష్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ కాంతరాజ్, జైలర్ రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు

• నగరంలోని పోలీస్‌స్టేషన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఇన్‌స్పెక్టర్లు సురేంద్రబాబు, సుబ్బారావు, అన్వర్‌బాషా, సీతారామయ్య, నరసింహారావు, రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.

• ఆర్టీసీలో జిల్లా ప్రజారవాణాధికారి శేషయ్య, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

• రైల్వే డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను డీఎస్పీ మల్లికార్జునరావు ఎగురవేశారు. రైల్వే ఎస్సై హరిచందన, తదితరులు పాల్గొన్నారు.

• విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి రాజేశ్వరరెడ్డి ఎగురవేశారు. విధుల్లో ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని కలెక్టర్ చక్రధర్‌బాబు ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వందడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. జేసీ కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, కలెక్టరేట్ ఏఓ షఫీమాలిక్ పాల్గొన్నారు.

• దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సూపరింటెండెంట్ సిద్ధానాయక్, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

• మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి సురేష్‌కుమార్ జైన్, ఎమ్సీ సభ్యులు రాజేంద్రప్రసాద్, స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాథం, విశ్వమాత సేవా ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్యాణి పాల్గొన్నారు.

నెల్లూరు(లీగల్): నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని న్యాయశాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఎగురవేశారు.

• జిల్లా కోర్టు ఆవరణలో నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

• జిల్లా వినియోగదారుల కోర్టులో జాతీయ జెండాను ఎగురవేశారు. వినియోగదారుల ఫోరమ్ జిల్లా ప్రెసిడెంట్ శేఖర్, కమిషన్ సభ్యులు వెంకటేశ్వర్లు, బాలసుధ, ఏఓ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ అమీర్‌జాన్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ అరుణమ్మ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జెడ్పీ సీఈఓ చిరంజీవి ఎగురవేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు.

• డ్వామా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

• జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఇన్‌చార్జి డీపీఓ చిరంజీవి ఆవిష్కరించారు.

• పంచాయతీరాజ్ ఎస్‌ఈ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఈ అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. మేయర్ స్రవంతి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు గౌరి, మహేష్, శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నేతలు సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఇంతియాజ్, నాగరాజు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను మేయర్ స్రవంతి, కమిషనర్ హరిత ఎగురవేశారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. కార్పొరేటర్లు వాసంతి, సుప్రజ, శాంతి, అమృత, సత్తార్, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మురహరి, గిరి, మహేష్, కో ఆప్షన్ సభ్యులు మొబీనా పాల్గొన్నారు.

నెల్లూరు(వేదాయపాళెం): కొండాయపాళెం గేట్ సెంటర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ప్రాజెక్ట్ అధికారి రాణి ఎగురవేశారు. అనంతరం జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.


జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ విజయారావు

• జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో డీడీ రమాదేవి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో మైనార్టీస్ అధికారి కనకదుర్గాభవాని, సుబేదారుపేటలోని అంబేడ్కర్ సంక్షేమ భవన్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

• పోలీస్ కాలనీలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో జాతీయ జెండాను ప్రాజెక్ట్ అధికారిణి సౌజన్య ఎగురవేశారు.

• ఆటోనగర్‌లోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపల్ కామేశ్వరి ఎగురవేశారు.

• గొలగమూడిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ నేతల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ కొండలరావు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సెట్నెల్, డీఎస్‌ఏ సీఈఓ పుల్లయ్య, చీఫ్ కోచ్ యతిరాజ్ ఎగురవేశారు.

• ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు హరిబాబు, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి నజీర్ అహ్మద్, జిల్లా కో ఆర్డినేటర్ బలరామయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య ఎగురవేశారు.


వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..

• గాంధీబొమ్మ సమీపంలోని డీసీసీబీలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ శంకర్‌బాబు, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, జనరల్ మేనేజర్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని డీసీఎమ్మెస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని చైర్మన్ చలపతిరావు ఎగురవేశారు. బీఎం వెంకటస్వామి పాల్గొన్నారు.

• డీసీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఓ తిరుపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

• ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్‌బాబు, పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అనిల్, నేతలు ఫయాజ్, రమేష్‌నాయుడు, అల్లావుద్దీన్, లతారెడ్డి, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

• వెంకటేశ్వరపురంలోని విశ్వభారతి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెస్సెమ్‌ఈ రాష్ట్ర డైరెక్టర్ కరిముల్లా, కరస్పాండెంట్ ఇమ్రాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

• వెంకటేశ్వరపురంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను హెల్పింగ్ హ్యాండ్స్ ఇన్ యూత్ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో అందజేశారు. కరస్పాండెంట్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): మినీబైపాస్ రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్‌యాదవ్ ఎగురవేశారు. ఆంజనేయరెడ్డి, విజయ్‌కుమార్, రమేష్, రాజేశ్వరి, ప్రసన్నమ్మ, గణేషన్, కృష్ణమ్మ, అశోక్‌నాయుడు, గిరికుమార్‌గౌడ్, ప్రసాద్ పాల్గొన్నారు.

• నగరంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎఫ్‌ఓ చంద్రశేఖర్, కావలి సబ్ డీఎఫ్‌ఓ రాజశేఖర్, రేంజర్లు కొండారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, రవీంద్రబాబు, మోహన్‌రావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని ఆర్ అండ్ ఈ శాఖ జిల్లా సర్కిల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎస్‌ఈ గంగాధర్ ఎగురవేశారు. డిప్యూటీ ఎస్‌ఈ సురేష్‌బాబు, హెచ్‌డీ కుమార్, సూపరింటెండెంట్ జకీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

• ఆర్ అండ్ బీ నెల్లూరు డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఈ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కోర్టు ప్రాంగణంలో..


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అరుణమ్మ

• కొండాయపాళెంలోని జనహిత వాత్సల్య చిన్నారులు, వృద్ధాశ్రమ పరిధిలో గల భారతీయ విద్యా వికాస్ స్కూల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణుడు శ్రీనివాస్‌రాజు, జనహిత వాత్సల్య అధ్యక్షుడు రామదండు, ప్రభుత్వోద్యోగుల సంఘ నేత సుధాకర్‌రావు, ఆడిటర్ లక్ష్మణ్‌రావు, వ్యాపారవేత్త నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.

• నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈఓ గిరికృష్ణ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరామ్, ఆహ్వాన కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): రామలింగాపురంలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్లో దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నారాయణ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి, విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, ఏజీఎం రమణారెడ్డి, కోఆర్డినేటర్ నరేంద్రరెడ్డి, ప్రిన్సిపల్స్ వెంగళరావు, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని కేఏసీ జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపల్ గురవయ్య పాల్గొన్నారు.

• డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, నాగమణి, అధ్యాపకులు రవీంద్రనాథ్, రమణారెడ్డి, పద్మలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు కరుణకుమారి, ప్రసన్నలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

• డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో జెండా వందనాన్ని స్వీకరించారు.

• మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

• బాలాజీనగర్‌లోని నలంద స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎండీ ముజహర్, డైరెక్టర్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

• హరనాథపురంలోని జెనెక్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంగళరెడ్డి, కొండలరావు, ప్రిన్సిపల్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

• రత్నం స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, ప్రిన్సిపల్ శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: కొత్తూరు పరిధిలోని శ్రామికనగర్‌లో గల ఎస్వీఎస్ స్కూల్లో జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కరస్పాండెంట్ వెంకటేశ్వర్లురెడ్డి, విశ్రాంత అధ్యాపకుడు హరిప్రసాద్‌రావు, రామకృష్ణ మిషన్ ఉపాధ్యక్షుడు సాయికుమార్‌రెడ్డి, స్కూల్ ఇన్‌చార్జి గౌరి, తదితరులు పాల్గొన్నారు.

• కలివెలపాళెంలోని రెయిన్‌బో స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ అరుణ స్వయంప్రభ, వైస్ ప్రిన్సిపల్స్ సురేఖ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

• నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మలోల, రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్రకుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.










కార్పొరేషన్ కార్యాలయంలో..


డీసీఎమ్మెస్ కార్యాలయంలో..


ఎస్వీఎస్ స్కూల్లో..


నారాయణ స్కూల్లో..


బీసీ బాలికల గురుకుల పాఠశాలలో..


క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో..


బీజేపీ కార్యాలయంలో..


ఆర్డీఓ కార్యాలయంలో..

ప్రతిభకు పురస్కారం

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


పురస్కారాలను అందుకుంటున్న కార్పొరేషన్, ఇరిగేషన్ ఉద్యోగులు


సెబ్ ఇన్‌స్పెక్టర్ కిశోర్, హుస్సేన్‌బాషా, శ్రీనివాసులు, ధనుంజయ్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, శీనయ్య, శివకేశవ్‌యాదవ్, అనీష్ డ్యానీ, వీరవెంకటేశ్వర్లు

విద్యుత్ శాఖ అధికారులకు అవార్డులు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర ఎనర్జీ సెక్రటరీ విజయానంద్ చేతుల మీదుగా ఎస్పీడీసీఎల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి అవార్డును అందుకున్నారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డుతో పాటు ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈయన్ను ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య అభినందించారు.

నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని వినతి



నెల్లూరు(బారకాసు): పొణకా కనకమ్మ ఆశయాలకు అనుగుణంగా నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని కస్తూరిదేవి పరిరక్షణ కమిటీ కన్వీనర్ వసుంధర కోరారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని గురువారం ఆమె అందజేశారు. కాగా ఈ విషయమై చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(వేదాయపాళెం): నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌ను నగరంలోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. తన పదవిని పొడిగించినందుకు గానూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలియజేశారు.

సాయిహృదయ మందిర వార్షికోత్సవం



నెల్లూరు(బారకాసు): గోమతినగర్‌లోని సాయిహృదయ మందిర వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. తొలుత నగర సంకీర్తన, అనంతరం సత్యసాయి మందిరంలో సత్యసాయి వ్రతాన్ని జరిపారు. సత్యసాయిబాబాకు పల్లకిసేవను నేత్రపర్వంగా నిర్వహించారు. సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో సత్సంగం చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మందిర కన్వీనర్ శేషగిరిరావు పర్యవేక్షించారు.

సాయినాథుడికి పూజలు

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

చిన్నారుల నృత్య ప్రదర్శన



నెల్లూరు(బారకాసు): నగరంలోని సాయిదర్బార్ మందిరంలో శివనృత్య కళా నిలయ విద్యార్థులకు గజ్జెపూజను శ్రావణి సునీల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం చిన్నారుల కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం శ్రావణిసునీల్‌ను సత్కరించారు. చిన్నారులకు బాబా చిత్రపటాన్ని మందిర నిర్వాహకుడు మధుసాయి అందజేశారు.